# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 2 | సంచిక: 341 | పేజీలు: 4 | వెల: రూ.3/- | బుధవారం 19 మార్చి 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


# సునీత విజయాల పట్ల భారత్ గర్విస్తోంది



### నీవు క్షేమంగా తిరిగి రావాలని కోరుకుంటున్నాం

### భారత్‌లో పర్యటించాలని ఆకాంక్షిస్తున్నాం

### సునీతా విలియమ్స్‌కు మోడీ లేఖ


న్యూఢిల్లీ, మార్చి 18 (ప్రభాత ఉదయం): భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్ కొన్ని నెలల ఎదురుచూపుల తర్వాత పుడమికి తిరిగి వస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్పందించారు. మిమ్మల్ని భారత్‌లో చూసేందుకు ఎదురుచూస్తున్నాం అని సునీతకు లేఖ రాశారు. ఆమె సురక్షితంగా భూమిపైకి తిరిగిరావాలని, ఆరోగ్యంగా ఉండాలని మోదీ ఆకాంక్షించారు. సునీత సాధించిన విజయాల పట్ల 140 కోట్లమంది భారతీయులు గర్వంగా ఉన్నారని పేర్కొన్నారు. యూఎస్ పర్యటనకు వెళ్లినప్పుడు.. మీ గురించి అడిగి తెలుసుకున్నాను. మీరు వేలాది కి.మీ.దూరంలో ఉన్నప్పటికీ.. మా హృదయాలకు దగ్గరగా ఉన్నారు. మీ అంతరిక్షయాత్ర విజయం సాధించాలని మేమంతా కోరుకుంటున్నాం. మీరు తిరిగి వచ్చిన తర్వాత మిమ్మల్ని భారత్‌లో చూసేందుకు ఎదురుచూస్తున్నాం. తన కుమార్తెలకు ఆతిథ్యం ఇవ్వడం పట్ల భారత్ సంతోషంగా ఉంటుందని మోదీ తన లేఖలో పేర్కొన్నారు. మార్చి ఒకటిన రాసిన లేఖను కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. ఈ లేఖ పట్ల సునీత సంతోషం వ్యక్తంచేశారు. దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. సునీతా విలియమ్స్,

..మిగతా 2లో



## దళితులను ముందువరసలో నిలిపింది

# కాంగ్రెస్ పార్టీయే



### ఎస్సీ వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం

### ఆదినుంచి దళితులకు అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ

### ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, మార్చి 18 (ప్రభాత ఉదయం): ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం తెలిపింది. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి దళితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటోందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పార్టీలో, ప్రభుత్వంలో ఎస్సీలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవకాశాలు ఇచ్చిందన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. బాబూ జగ్జీవన్‌రామ్‌కు కేంద్రంలో వివిధ శాఖల బాధ్యతలు అప్పగించి గౌరవించింది. దేశంలోనే తొలిసారిగా ఎస్సీ వ్యక్తి దామోదరం సంజీవయ్యను సీఎంగా చేసింది కాంగ్రెస్ పార్టీ. ఉమ్మడి రాష్ట్రంలోనూ ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరిగింది. దశాబ్దాలుగా సాగిన పోరాటంలో ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. 2004లో ఉషా మెహ్రా కమిటీ- వేసి సమస్య పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రయత్నించింది. ఇన్నాళ్లకు నేను సీఎంగా ఉండగానే సమస్య పరిష్కారం కావటం సంతోషకరం. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన గంటలోపే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం ప్రకటించాం. వెంటనే ఉత్తమ్ నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం నియమించాం. మంత్రివర్గ ఉపసంఘం సూచన మేరకు షమీమ్ అక్తర్ కమిషన్ నియమించాం. కమిషన్.. ప్రజల నుంచి 8,681 ప్రతిపాదనలు స్వీకరించింది. కమిషన్ నివేదికను

..మిగతా 2లో

## హైడ్రా పేరుతో

# వసూళ్ల దందా

### కమీషన్ల మీదనే కాంగ్రెస్ దృష్టి

### పేదల ప్రతాపాలు.. పెద్దలతో ఒప్పందాలు : మాజీమంత్రి కేటీఆర్

హైదరాబాద్, మార్చి 18 (ప్రభాత ఉదయం): అక్రమ వసూళ్ల కోసమే కాంగ్రెస్ పార్టీ హైడ్రాను తీసుకొచ్చిందని మాజీమంత్రి కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను గాలికి వదిలేసి.. కమీషన్లు ఎక్కడ వస్తాయో అక్కడ దృష్టి పెట్టిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. హైడ్రా పేరుతో వసూళ్ల దందా.. మూసీ పేరుతో పేదల ఇండ్లపై పగబట్టిందని విరుచుకుపడ్డారు కేటీఆర్. ఫార్మాసిటీ పేరుతో భూముల చెర.. ఫోర్త్ సిటీ పేరుతో సీఎం కుటుంబ రియల్ వ్యాపారం చేస్తుందని ఆరోపించారు. ట్రిపుల్ ఆర్ పేరుతో పేదల భూముల ఆక్రమించుకుంటుందన్నారు. పేదలపై ప్రతాపం చూపిస్తూ.. పెద్దలతో ఒప్పందాలు కుదుర్చుకుంటుందన్నారు. నాడు మద్యం వద్దని చెప్పిన రేవంత్ రెడ్డి.. నేడు మద్యం ముద్దు అంటున్నారని పేర్కొన్నారు. ధరల సవరణ పేరుతో, కొత్త బ్రాండ్ల పేరుతో అక్రమ ఒప్పందాలు చేసుకుంటున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఆరు గ్యారంటీలు గాలికి వదిలేసి.. వాటిపై ప్రశ్నించిన వారిని జైలుకు పంపిస్తున్నారని తెలిపారు. రైతుభరోసా

..మిగతా 2లో



# నేడు రాష్ట్ర బడ్జెట్

### అసెంబ్లీలో ప్రవేశ పెట్టనున్న భట్టి

### అంతకు ముందే కేబినేట్‌లో చర్చించి ఆమోదం



హైదరాబాద్, మార్చి 18 (ప్రభాత ఉదయం): తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం.. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను బుధవారం శాసనసభలో ప్రవేశపెట్టనుంది. రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో బుధవారం ఉదయం 11.14 గంటలకు ప్రవేశపెట్టనున్నారు. బడ్జెట్‌ను ముందుగా కేబినెట్ ఆమోదించాల్సి ఉంటుంది. దీంతో ఉదయం 9.30 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం కానుంది. అసెంబ్లీ కమిటీ హాలులో మంత్రివర్గ సమావేశమై బడ్జెట్‌కు ఆమోదం తెలుపనుంది. అనంతరం బడ్జెట్ కాపీలతో భట్టి విక్రమార్క అసెంబ్లీకి చేరుకోనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇది రెండో బడ్జెట్ కావడం విశేషం. బడ్జెట్‌లో ఎలాంటి నిర్ణయాలు ఉండబోతున్నాయని రాష్ట్ర ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో ఏ పథకానికి ఏ మేరకు కేటాయింపులు ఇవ్వబోతున్నదనేది ఆసక్తిగా మారింది. అలాగే ప్రభుత్వ ఉద్యోగులు, రాష్ట్రంలోని ప్రాజెక్టుల విషయంలో కీలక ప్రకటనలు ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# కెటిఆర్ పిటిషన్‌పై విచారణ..తీర్పు రిజర్వ్



### మేడిగడ్డపై డ్రోన్ ఎగరవేత కేసు

హైదరాబాద్, మార్చి 18 (ప్రభాత ఉదయం): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలంగాణ హైకోర్టులో దాఖలు చేసిన పిటీషన్‌పై మంగళవారం విచారణ జరిగింది. మేడిగడ్డ బ్యారేజీపై అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేశారంటూ కేటీఆర్‌పై మహాదేవ్‌పూర్

..మిగతా 2లో

# సుధీర్‌రెడ్డిపై అట్రాసిటీ కేసు



హైదరాబాద్, మార్చి 18 (ప్రభాత ఉదయం): బీఆర్ఎస్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిపై అట్రాసిటీ కేసు నమోదైంది. హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ మీద అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ఆయనపై ఎస్సీ-ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు ఎల్బీనగర్ పోలీసులు. క్రైమ్ నంబర్ 254/2025, ఎస్సీ/ఎస్టీ యాక్ట్ 1989 కింద కేసు నమోదు చేశారు. కాగా, ఈ వివాదం ప్రోటోకాల్ దగ్గర మొదలైంది. మార్చి 12న మన్సూరాబాద్ డివిజన్‌లో సుధీర్ రెడ్డి పలు డెవలప్‌మెంట్ వర్క్‌కు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులకు మన్సూరాబాద్ బీజేపీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తిరిగి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే చేసిన అనంతరం అవే పనులకు మళ్లీ కార్పొరేటర్ శంకుస్థాపన చేయడంపై బీఆర్ఎస్ కార్యకర్తలు సీరియస్ అయ్యారు. ఆ పనులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత అదే డివిజన్‌లో మరోచోట ఇలాగే శంకుస్థాపన చేసేందుకు ప్రయత్నించగా.. బీఆర్ఎస్ నేత జక్కిడి రఘువీర్ రెడ్డి నిరసన తెలిపారు. వాళ్లను అరెస్ట్ చేసిన పోలీసులు.. అబ్దుల్లాపూర్ మెట్ పీఎస్‌కు తరలించారు.

## యాదగిరిగుట్టకు

# ధర్మకర్తల మండలి

### 18 మంది సభ్యులతో బోర్డు ఏర్పాటు

### అసెంబ్లీలో మంత్రి కొండా సురేఖ వెల్లడి



2



## రక్తదానం ప్రాణదానంతో సమానం

### అయిజ తహసీల్దార్ జ్యోతి

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి18(ప్రభాత ఉదయం)అన్నిటికంటే గొప్పదానం రక్తదానమని, రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని అయిజ తహసీల్దార్ జ్యోతి అన్నారు. మంగళవారం అయిజ తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని తహసీల్దార్ జ్యోతి ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ జ్యోతి మాట్లాడుతూ... రక్తం లేక ఎంతో మంది ఇబ్బంది పడుతుంటారని, సరైన సమయంలో రక్తం ఎక్కించగలిగితే ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో మొదటి గంటలో రక్తం ఇవ్వగలిగితే చాలావరకు ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు. రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఆమె పేర్కొన్నారు. అనంతరం పలువురు బ్లడ్ డోనర్స్ రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటయ్య, రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డిఎండి తాహెర్, డాక్యుమెంట్ రైటర్లు, మీసేవ నిర్వాహకులు, జర్నలిస్టులు, రక్తదాతలు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టకు ధర్మకర్తల మండలి

### 18 మంది సభ్యులతో బోర్డు ఏర్పాటు

### అసెంబ్లీలో మంత్రి కొండా సురేఖ వెల్లడి

**హైదరాబాద్, మార్చి 18 (ప్రభాత ఉదయం):** యాదగిరిగుట్ట ఆలయానికి ధర్మకర్తల మండలిని ఏర్పాటు- చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు మంత్రి కొండా సురేఖ తెలిపారు. మంగళవారం అసెంబ్లీలో మంత్రి మాట్లాడుతూ.. 18 మంది సభ్యులతో వైటీ-డీ బోర్డు ఉంటుందని చెప్పారు. బోర్డు పదవీకాలం రెండు సంవత్సరాలుగా నిర్ణయించామని, బోర్డు ఛైర్మన్, సభ్యులకు ఎలాంటి జీత భత్యాలు ఉండవన్నారు. వైటీడీ బోర్డు కూడా విద్యా సంస్థలను స్థాపించవచ్చు, నిర్వహించవచ్చన్నారు. దీనికి ఆ స్వేచ్ఛ ఉంటుందన్నారు. యాదగిరిగుట్టలో ఆధ్యాత్మిక, వేద విద్యా సంస్థలను స్థాపించవచ్చని కూడా అన్నారు. వైటీడీకి బడ్జెట్ ఆమోదం ప్రభుత్వం ద్వారానే జరుగుతుంది. ఐఏఎస్ అధికారి ఈవోగా ఉంటారు. గతంలో యాదగిరిగుట్టలో భక్తులకు సరైన వసతులు లేవు. ఈ ప్రభుత్వం రూ.కోట్లు ఖర్చు చేసి వసతులు కల్పించింది. ఇంకా మెరుగు పరిచేందుకే యాదగిరిగుట్ట పాలక మండలి ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. సమర్థమైన పాలక మండలిని నియమించి యాదగిరిగుట్ట క్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేస్తాం. ఏడాదికి రూ.100 కోట్ల ఆదాయం వచ్చే ఆలయాలన్నీ దేవాదాయశాఖ పరిధిలోకి వస్తాయని మంత్రి కొండా సురేఖ తెలిపారు.

## కెటిఆర్ పిటిషన్‌పై విచారణ..తీర్పు రిజర్వ్

మొదటి పేజీ తరువాయి...

పీఎస్‌లో కేసు నమోదైంది. తనపై నమోదైన ఈ కేసును కొట్టివేయాలంటూ హైకోర్టులో ఆయన పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. మేడిగడ్డ బ్యారేజీ నిషిద్ధ ప్రాంతమని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తెలిపారు. బ్యారేజీపై డ్రోన్ ఎగురవేయడం వల్ల మేడిగడ్డ బ్యారేజీ భద్రతకే ప్రమాదం ఏర్పడుతుందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెప్పారు.మేడిగడ్డ బ్యారేజీని నిషిద్ధ ప్రాంతంగా రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే నోటిఫై చేసిందని కేటీఆర్ తరఫు న్యాయవాది అన్నారు. నిషిద్ధ ప్రాంతంగా గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి నోటిఫికేషన్ వెలువడలేదని న్యాయవాది తెలిపారు. ఫిర్యాదులో పేర్కొన్న అంశాల ప్రకారం కేవలం జరిమానాతో సరిపెట్టవచ్చని కేటీఆర్ న్యాయవాది చెప్పారు. రాజకీయ కక్షల కారణంగానే పోలీసులు మరోసారి సెక్షన్లను మార్చారని కేటీఆర్ న్యాయవాది వివరించారు. పోలీసులు మార్చిన సెక్షన్లు ఈ కేసుకు సరిపోవని కేటీఆర్ న్యాయవాది చెప్పారు. సాక్షియులు ఇచ్చిన వాంగ్మూలాలన్నీ ఒకే విధంగా ఉన్నాయని కేటీఆర్ న్యాయవాది తెలిపారు. అయితే హైకోర్టు ఈ తీర్పును రిజర్వు చేసింది.

## తెలంగాణ రైల్వేల అభివృద్ధికి కేంద్రం చేయూత

### రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధికి రూ.5,337 కోట్లు

### బిజెపి ఎంపి లక్ష్మణ్ వెల్లడి



**న్యూఢిల్లీ, మార్చి 18 (ప్రభాత ఉదయం):** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి, తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేస్తామని ఆ పార్టీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి వివక్ష చూపడం లేదన్నారు. దేశంలో రైల్వే పనితీరుపై రాజ్యసభలో జరిగిన చర్చలో బీజేపీ ఎంపీ లక్ష్మణ్ పాల్గొని, మాట్లాడారు. తాజాగా కేంద్రం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్‌లో తెలంగాణలో రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధికి రూ.5,337 కోట్లు కేటాయించిందని వెల్లడించారు. 2009 నుంచి 2014 వరకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి ఏపీకి కేవలం రూ.886 కోట్లు- కేటాయించిందని చెప్పారు. ప్రస్తుతం తెలంగాణలో రూ.40 వేల కోట్ల పనులు ఆన్ గోయింగ్‌లో ఉన్నాయని తెలిపారు. 2014 నుంచి తెలంగాణలో 753 కిలోమీటర్ల కొత్త రైల్వే ట్రాక్‌ల నిర్మాణం పూర్తి చేశామని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో ఏడాదికి 17 కిలోమీటర్ల రైల్వే ట్రాక్ నిర్మాణం జరిగితే, ప్రస్తుతం 68 కిలోమీటర్ల నిర్మాణం జరుగుతున్నదని వెల్లడించారు. అన్ని రైల్వే లైన్లలో 100 శాతం విద్యుద్దీకరణ పూర్తి చేశామని చెప్పారు. అమృత్ స్టేషన్స్ స్కీం కింద రాష్ట్రంలోని 40 రైల్వే స్టేషన్లను ఆధునీకరించామని తెలిపారు. బ్రిటీ-ష్ కాలంలో నిర్మించిన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణకు రూ.715 కోట్లు-, హైదరాబాద్ స్టేషన్‌కు రూ.327 కోట్లు- కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలోని ఏడు జిల్లాలను కవర్ చేస్తూ 5 వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయని, ఏపీతో కలుపుకొని తెలుగు రాష్ట్రాలకు 13 వందే భారత్ రైళ్లను కేంద్రం కేటాయించిందన్నారు. ఇందిరా గాంధీని గెలిపించి పార్లమెంట్‌కు పంపిన మెదక్ నియోజకవర్గానికి కూడా మోదీ సర్కార్ మూడు రైల్వే స్టేషన్లు కేటాయించిందని తెలిపారు.

## దళితులను ముందువరసలో నిలిపింది కాంగ్రెస్ పార్టీయే

మొదటి పేజీ తరువాయి...



ఏ మాత్రం మార్చకుండా ఆమోదించాం. 59 ఎస్సీ ఉప కులాలను 3 గ్రూపులుగా కమిషన్ విభజించింది. 59 కులాలు ఇప్పటివరకు పొందిన ప్రయోజనాల ఆధారంగా కమిషన్ సిఫార్సులు చేసిందని సీఎం వివరించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్దాలుగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ పోరాటానికి గొప్ప విజయం లభించింది. ఇక, ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ' స్వాతంత్య్రం వచ్చినప్పటినుంచి కాంగ్రెస్ పార్టీ దళితులకు అండగా ఉంటోంది. దశాబ్ధాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరుగుతోంది. ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. బిల్లును ఎకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు నా కృతజ్ఞతలు. నేను ముఖ్యమంత్రిగా ఉండగానే సమస్య పరిష్కారం కావటం సంతోషం' అని అన్నారు. బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో.. ఎస్సీ సామాజిక వర్గ ఎమ్మెల్యేలు సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ షమీమ్ అక్తర్ ఏక సభ్య కమిషన్ సిఫార్సు చేసిన ప్రకారమే 3 గ్రూపులతో ఎస్సీ వర్గీకరణ బిల్లును రూపొందించింది. ఎస్సీల్లో అత్యంత వెనుకబడిన 15 కులాలను గ్రూప్ 1లో చేర్చారు. మొత్తం జనాభాలో వీరి జనాభా 3.288గా ఉంది. వీరికి 1 శాతం రిజర్వేషన్ కల్పించనున్నారు. మధ్యస్థంగా లబ్ధిపొందిన 18 కులాలను గ్రూప్ 2లో చేర్చారు. వీరి జనాభా 62.748గా ఉంది. వీరికి 9శాతం రిజర్వేషన్ కల్పించారు. కాస్త మెరుగైన ప్రయోజనాలు పొందిన 26 కులాలను గ్రూప్ 3లో వేశారు. వీరి జనాభా 33.963గా ఉంది. వీరికి 5 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఏ,బీ,సీ,డీ, కేటగిరీలుగా ఎస్సీ వర్గీకరణను చేసే అవకాశం లేదని కమిషన్ స్పష్టం చేసింది. ప్రభుత్వం.. కమిషన్ సిపార్సుతో పాటు- ఎపిరికల్ డేటాను దృష్టిలో పెట్టు-కుని న్యాయపర చిక్కులు రాకుండా ఉండేలా బిల్లును సిద్ధం చేసింది. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఎస్సీ జనాభా 1,38,78,078. వీరిలో మాదిగలు 67,02,609 ఉండగా.. మాలలు 55,70,244 మంది ఉన్నారు. ఈ లెక్కల ప్రకారం మాలల జనాభా కంటే మాదిగల జనాభా 11.3 లక్షలు ఎక్కువ. ఎస్సీల్లో కేవలం ఈ రెండు కులాల జనాభానే 80 శాతం వరకు ఉంటు-ందని ఓ అంచనా. అందరికీ కలిపి 15 శాతం రిజర్వేషన్లు ఉన్నాయి. ఈ మొత్తం కోటాలో మాలలే ఎక్కువ లాభం పొందుతున్నారనే గొడవ దశాబ్దాల క్రితమే మొదలైంది. 1972 నుంచి మాదిగ వర్గానికి చెందిన నేతలు ముఖ్యమంత్రుల్ని కలుస్తూ వినతి పత్రాలు ఇస్తూ వచ్చారు. మంద క్రిష్ణ మాదిగ కూడా దీనిపై ఎప్పటినుంచో మాట్లాడుతున్నారు..' 1996 నాటికి మాదిగలు 18 వేల ఉద్యోగాల్లో ఉండగా, వాటిలో 80-90 శాతం నాల్గో తరగతి ఉద్యోగాలే. మరోవైపు, మాలలు అన్ని రకాలవీ కలిపి 72 వేల ఉద్యోగాల్లో ఉన్నారని అన్నారు.

## అసెంబ్లీ ఆవరణలో బిజెపి సభ్యుల బైఠాయింపు





**హైదరాబాద్, మార్చి 18 (ప్రభాత ఉదయం):** తెలంగాణ అసెంబ్లీ ఆవరణలో భాజపా ఎమ్మెల్యేలు బైఠాయించారు. ఆ పార్టీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, పాల్వాయి హరీశ్, ధన్‌పాల్ సూర్యనారాయణ తదితరులు నిరసన తెలిపారు. మంగళవారం ఉదయం బీజేవైఎం ఆధ్వర్యంలో చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన్ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ తర్వాత అసెంబ్లీ వద్దకు తీసుకొచ్చారు. అయితే ఏలేటి మహేశ్వర్‌రెడ్డిని రోడ్లపై తిప్పారంటూ భాజపా ఎమ్మెల్యేలు అసెంబ్లీ వద్ద ఆందోళన చేపట్టారు. పోలీసుల వైఖరిని ఖండిస్తూ నల్లబ్యాడ్జీలు ధరించి నిరసనకు దిగారు.

## సునీత విజయాల పట్ల భారత్ గర్విస్తోంది

మొదటి పేజీ తరువాయి...

వ్యోమగామి బుచ్ విల్మోర్, మరో ఇద్దరు ఆస్ట్రోనాట్‌లతో కలిసి వారు భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున 3.27 గంటలకు పుడమికి చేరుకుంటారని అమెరికా అంతరిక్ష సంస్థ నాసా ప్రకటించిన విషయం తెలిసిందే. 2024 జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక 'స్టార్‌లైనర్'లో సునీత, విల్మోర్‌లు ఐఎస్ఎస్‌కు చేరుకున్నారు. వారం రోజులకే తిరిగి భూమిని చేరుకోవాల్సి ఉంది. అయితే, స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వ్యోమగాములు లేకుండానే అది భూమికి తిరిగొచ్చింది. నాటినుంచి సునీత, విల్మోర్‌లు ఐఎస్ఎస్‌లోనే చిక్కుకుపోయారు. ఎట్టకేలకు వీరిరువురు తిరిగి భూమికి వస్తున్నారు. బుధవారం తెల్లావరుజామున వీళ్లు భూమ్మీదకు రానున్నారు. ఈ సందర్భంగా సునీత విలియమ్స్‌కు ప్రధాని నరేంద్ర మోదీ లేఖ రాశారు. సునీత విలియమ్స్ సురక్షితంగా భూమ్మీదకు రావాలని మొత్తం ప్రపంచం ఎదురుచూస్తోందని..మోదీ పేర్కొన్నారు. ఆమె ఆరోగ్యం బాగుండాలని దేశ ప్రజలు ప్రార్థిస్తున్నారని అన్నారు. తను అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు ట్రంప్‌ని కలిసినా.. లేదా బైడన్‌ని కలిసినా.. ఆమె ఆరోగ్యం గురించి విచారించినట్లు పేర్కొన్నారు. 140 కోట్ల భారతీయులు ఆమె సాధించిన ఘనతకు గర్వపడుతున్నారని తెలిపారు. ఆమె భర్త మైఖెల్ విలియమ్స్‌కి సునీతతో పాటు బుచ్ విల్‌మోర్‌కి కూడా ఆయన బెస్ట్ విషెస్ తెలియజేశారు.

## డికె అరుణ ఇంట్లో చొరబడ్డ వ్యక్తి అరెస్ట్

**హైదరాబాద్, మార్చి 18 (ప్రభాత ఉదయం):** భాజపా ఎంపీ డీకే అరుణ ఇంట్లో చొరబడిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని దిల్లీకి చెందిన అక్రమ్‌గా గుర్తించారు. అతడిని వెస్ట్ జోన్ డీసీపీ విజయ్‌కుమార్, జూబ్లీహిల్స్ పోలీసులు విచారిస్తున్నారు. ఎంపీ ఇంట్లోకి చొరబడేందుకు గల కారణాలను తెలుసుకుంటు-న్నారు. అక్రమ్ గతంలో హైదరాబాద్‌లోని పాతబస్తీ, దిల్లీలోని పలు ప్రాంతాల్లో చోరీలకు పాల్పడినట్లు- సమాచారం. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో సీపీ సీవీ ఆనంద్ సోమవారం ఎంపీ ఇంటికి చేరుకుని వివరాలను సేకరించిన విషయం తెలిసిందే. ఆదివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 56లోని ఎంపీ నివాసంలోకి నిందితుడు ముసుగు ధరించి ఇంటి వెనుక నుంచి లోపలికి ప్రవేశించాడు. సీసీ కెమెరా వైర్లను కత్తిరించి, సుమారు గంట పాటు- ఇంట్లో తిరిగి అక్కడి నుంచి జారుకొన్నాడు. ఆమె కుమార్తె ఉదయం నిద్రలేచి చూసేసరికి ఇల్లంతా చిందరవందరగా ఉంది. వంట గది కిటికీ గ్రిల్ తొలగించడం గమనించారు. దీనిపై ఎంపీ డ్రైవర్ లక్ష్మణ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

## ఒత్తిడిని జయించినప్పుడే విజయం సాధించవచ్చు

### ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి





గద్వాల ప్రతినిధి: మార్చి 18(ప్రభాత ఉదయం) విద్యార్థులు పరీక్షలంటే భయపడకుండా రాయాలని, ఒత్తిడిని జయించినప్పుడే విజయం వరిస్తుందని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం గద్వాలలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గద్వాల ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ... సమయాన్ని వృథా చేయకుండా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు అందరూ సక్రమైన మార్గంలో నడిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పదో తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి.. జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు చూపరులను అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జహురుద్దీన్, ఉపాధ్యాయులు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## హైడ్రా పేరుతో వసూళ్ల దందా

మొదటి పేజీ తరువాయి...

రాదు.. రుణమాఫీ కాదు.. పంటలు కొనుగోలు చేయరు.. రూ.500 క్వింటాలు ధాన్యానికి బోనస్ బోగస్ అయింది.. తులం బంగారం ఇయ్యరు.. ఉద్యోగాలు వేయరు.. ఉద్యోగులకు పీఆర్సీ రాదు, డీఏలు ఇవ్వరు అని కేటీఆర్ మండిపడ్డారు. సత్యం వధ.. ధర్మం చెర బట్టిందన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో దేశానికే దిక్సూచిగా ఎదిగిన తెలంగాణను.. 15 నెలల కాంగ్రెస్ పాలనలో అధం పాతాళానికి తీసుకెళ్లారు. ఆర్థికశక్తిగా ఎదిగిన తెలంగాణను ఆగం చేసి బీద అరుపులు అరుస్తున్నారు. ఇది పాలన కాదు పీడన.. ఇది సర్కారు కాదు సర్కస్ కంపెనీ అని రేవంత్ రెడ్డి సర్కార్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు.

### కాంగ్రెస్ పాలనలో రైతన్నలను వెంటాడుతున్న కష్టాలు

కాంగ్రెస్ పాలనలో రైతన్నలను కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. సాగుకు సరిపడా విద్యుత్, నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. రైతు రుణమాఫీ కాక, రైతు భరోసా నిధులు విడుదల కాకపోవడంతో అన్నదాతలు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది. సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది. ఈ పరిస్థితులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ముంచుకొస్తున్న ముప్పును ముందే హెచ్చరించినా.. ఈ తెలివిలేని కాంగ్రెస్ సర్కారు తలకెక్కలేదు అని కేటీఆర్ విమర్శించారు. కల్పతరువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టుపై కక్షగట్టొద్దని మొత్తుకున్నా విషం తప్ప విషయం లేని ముఖ్యమంత్రి వినిపించుకోలేదు. కళ్ల ముందే పచ్చని పంటలు ఎండుతున్నాయని వ్యవసాయ శాఖ సమర్పించిన ప్రాథమిక నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని కేటీఆర్ పేర్కొన్నారు. ఓవైపు రుణమాఫీ కాక, పెట్టుబడి సాయం రాక అన్నదాత అల్లాడుతున్న సమయంలో గోరి చుట్టు మీద రోకలి పోటులా పంటలు ఎండటంతో రైతు బతుకు ఆగమైంది. ఇది కాలం తెచ్చిన కరువు కాదు, కాంగ్రెస్ కక్షగట్టి తెచ్చిన కరువు కాబట్టి రైతులను ఆదుకునే పూర్తి బాధ్యత ముఖ్యమంత్రిదే. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కూడా జరుగుతున్న నేపథ్యంలో.. ఎండిన ప్రతి ఎకరానికి వెంటనే రూ.25 వేల నష్ట పరిహారం ప్రకటించి వెంటనే చెల్లించాలి. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకోవాలని చూస్తే రైతులతో కలిసి కాంగ్రెస్ సర్కారు భరతం పడతాం అని కేటీఆర్ హెచ్చరించారు.

# హనుమాన్ నగర్, జలాల్ బాబానగర్, భూపాల్ రెడ్డినగర్ వాసులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

## అసెంబ్లీలో మాట్లాడిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్


అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్







బుద్వేల్, మార్చి18(ప్రభాత ఉదయం) : ఇళ్ల పట్టాల కోసం 40 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నాం ......అయినా తమను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హనుమాన్ నగర్, భూపాల్ నగర్ , జలాల్ బాబానగర్ బస్తీల ప్రజలు వాపోతున్నారు. గతంలో శాసనమండలి సభ్యులుగా ఉన్న మీర్జా రహ్మత్ బేగ్ శాసనమండలిలో తమ సమస్య గురించి మాట్లాడారని, మంగళవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ తమ కోసం నిండు శాసనసభలో మాట్లాడి తన ఆవేధన వ్యక్తం చేశారని గుర్తు చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తమకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ఆయా బస్తీల ప్రజలు కోరుతున్నారు... వివరాలలోకి వెళితే.........

### హనుమాన్ నగర్ :

రాజేంద్రనగర్ సర్కిల్ హనుమాన్నగర్ బస్తీలో 40 సంవత్సరాలుగా 150 నుంచి 200 ల కుటుంబాలు ఇండ్లు నిర్మించుకుని నివాసం ఉంటున్నారు. ఈ స్థలం తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ కు చెందినది. స్వర్గీయ ఇంద్రారెడ్డి చేవెళ్ల ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఇక్కడ రాళ్లు కొట్టుకుని జీవించే కర్నూల్, గుంతకల్లుకు చెందిన వడ్డెరలు ఇండ్లు నిర్మాణం చేసుకున్నారు. ఆ తర్వాత ఇండ్లులేని వారు హనుమాన్ నగర్ లో ఇండ్లు కట్టుకుని ఉ ంటున్నారు. అక్కడి వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని నలబై సంవత్సరాలుగా ప్రజలు, వివిధ పార్టీల నాయకులు కోరుతు వస్తున్నారు. అయితే ఇప్పటి వరకు పట్టాలు ఇవ్వలేదు. పట్టాలు లేకపోవడంతో ఆ స్థలం మాదేనని అంటున్న తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ హనుమాన్ నగర్ లో రోడ్డు వేయనీయడంలేదు.
వీధి దీపాలు పెట్టనివ్వడం లేదు. మంచినీటి పైపు లైన్ వేస్తామంటే అది కూడా వేయనీయడం లేదు. ఇండ్లు నిర్మించుకుని ఉంటున్న వారు బాత్రూమ్ లు నిర్మించుకుంటామన్నా, నిర్మిం చుకోనీయడంలేదు. ఈ పరిస్థితిపై అనేక సార్లు స్థానికులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన స్పం దన లేకుండ పోయింది. పాములు వస్తున్నా చీకట్లోనే హనుమాన్ నగర్ బస్తీ ప్రజలు కాలం వెళ్లదీస్తున్నారు.

### అటవీ శాఖ స్థలంలో భూపాల్ నగర్, జలాల్ బాబా నగర్ బస్తీలు :

అత్తాపూర్ డివిజన్ ఉప్పర్ పల్లి సమీపంలో భూపాల్ నగర్, జలాల్ బాబా నగర్ లు ఉన్నాయి. 1987లో రాజేంద్రనగర్ మున్సిపాలిటీ ఏర్పడినప్పుడు అప్పటి మున్సిపల్ వైస్ చైర్మన్ సామ భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఇండ్లు నిర్మించుకున్నారు. దానికి భూపాల్ నగర్ అని నామకరణం చేసుకున్నారు. దాని పక్కనే మరి కొందరు ఇండ్లు నిర్మించుకుని జలాల్ బాబా నగర్ అని పేరు పెట్టుకున్నారు. ప్రస్తుతం ఈ రెండు ప్రాంతాలలో రెండు వందల మంది వరకు పేదలు ఇండ్లు నిర్మించుకుని నివాసం ఉంటున్నారు. వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వాల్సిన అవసరం ఉంది.




### అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ :

అధ్యక్షా.. నేను నాలుగు సార్లు రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదంతో... ఎమ్మెల్యేగా గెలిచాను... రెండు సార్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వచ్చాక రెండు సార్లు గెలిచాను. అప్పటి నుంచి నా నియోజకవర్గం పరిధిలో ఉన్న హనుమాన్ నగర్, జలాల్ బాబా నగర్, భూ పాల్ నగర్ వాసులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని అడుగుతున్నా.. ఆధ్యక్షా .. ఇప్పటి వరకు ఇవ్వలేదు... అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ నిండు శాసనసభలో మంగళవారం ప్రసంగించి సభదృష్టికి తీసుకువచ్చారు. నేను 40సంవత్సరాల నుంచి చూస్తున్నా, ఆ బస్తీలలో పెద్ద పెద్ద ఇళ్లు కట్టుకుని నివాసం ఉంటున్నారు. వారికి పట్టాలు లేవు. ఇక్కడ రోడ్లు వేయాలంటే ఆడ్డుకుం టున్నారు.. నీళ్లు ఇస్తామంటే ఇవ్వనివ్వడంలేదు. ఈ సమస్యకు పరిష్కారం చూపాలి అధ్యక్షా అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ శాసనసభలో ప్రసంగించారు. ఎన్నికల సమయంలో మంత్రులు వస్తారు.. 15రోజులలో ఇళ్ల పట్టాలు ఇప్పిస్తామని అంటారు. ఆ తర్వాత పట్టించుకోరు. ఇలా నే జరుగుతుంది. నేను నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచాను అధ్యక్షా.. ఈ పని చేయకపోతే నేను గెలిచి ఎందుకు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి హనుమాన్ నగర్, జలాల్ బాబా నగర్, భూపాల్ నగర్ బస్తీ ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.


భవాని కాలనీ పార్కు స్థలాన్ని పరిశీలించిన హైడ్రా బృందం

# పార్కులు, చెరువులు కబ్జా చేస్తే కఠిన చర్యలు

## భవాని కాలనీ అభివృద్ధి పట్ల హైడ్రా టీం చర్యలు ప్రారంభం

బండ్లగూడ, మార్చి 18(ప్రభాత ఉదయం) బండ్లగూడ జాగీర్ మున్సిపల్ పరిధిలోని భవాని కాలనీ వాసులు పార్కు స్థలం, టెంపుల్ స్థలం, వాటర్ ట్యాంక్ స్థలాన్ని మంగళవారం హైడ్రా అధికారులు పరిశీలించారు. ఇటీవల భవాని కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు పార్కులు, ఆలయ, క్రీడా ప్రాంగణం స్థలాలను పరిరక్షించాలనే అభ్యర్థనను గత సోమవారం ప్రజావాణి ద్వారా హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు తెలియజేశారు. కాలనీ వాసులు ఆయా స్థలాలపై అక్రమ ఆక్రమణలు జరుగుతున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, హైడ్రా టీం భవాని కాలనీని సందర్శించి, ఆయా స్థలాల స్థితిని పరిశీలించింది. స్థల పరిమితులు, భూస్వామ్య వివరాలు, భవిష్యత్‌లో ఈ స్థలాలను అభివృద్ధి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రాథమిక అధ్యయనం ప్రారంభించారు.

### అధికారుల హామీ:

హైడ్రా టీం అధికారుల అభిప్రాయం ప్రకారం, పార్కు స్థలం, టెంపుల్ స్థలం, మరియు వాటర్ ట్యాంక్ స్థలాలను పరిరక్షించేందుకు తగిన భద్రతా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అక్రమ నిర్మాణాలు ఎదురైతే వెంటనే నివారించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు.

### స్థానికుల స్పందన:

కాలనీ వాసులు హైడ్రా టీం చర్యలపై హర్షం వ్యక్తం చేస్తూ, కాలనీ అభివృద్ధికి సహకరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. స్థానిక ప్రజల సమగ్ర సహకారం, హైడ్రా అధికారుల చర్యలు భవిష్యత్‌లో కాలనీ అభివృద్ధికి దోహదపడతాయి.


బ్రదర్ జాన్ విక్టర్‌ను సన్మానిస్తున్న రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ కె సుందర్ లాల్, కమిటీ సభ్యులు

# భూ లోకంలో యేసయ్య సేవ చేసే వారంటే ఆయనకు శ్రేష్టులు

రాజేంద్రనగర్, మార్చి18(ప్రభాత ఉదయం): :భూ లోకంలో యేసయ్య పరిచర్య చేసే వారు ఆయనకు శ్రేష్ఠులు గా ఉంటారని అంతర్జాతీయ ప్రసంగీకులు బ్రదర్ జాన్ విక్టర్ అన్నారు. రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మంగళవారం దుర్గానగర్ లోని షిలో వర్షిప్ చర్చ్ పాస్టర్ రెవరెండ్ పాల్ దేవరాజ్, సిస్టర్ కవిత ల అధ్వర్యంలో పాస్టర్స్ పెలోషిప్ మిటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్ కు ఫెలోషిప్ ఉపాధ్యక్షులు రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్ ఆధ్యక్షత వహించారు. బైబిల్ సందేశాలను అందజేసిన బ్రదర్ జాన్ విక్టర్ మాట్లాడుతూ, దేవని సేవ చేసే వారు సింహం వలే పౌరుషంగా, ఎద్దు వలే సేవా భావంతో, పక్షిరాజు వలే చురుకుగా, మనిషి వలే మానవ అవసరాలను గుర్తెరిగి నడచుకోవాలన్నారు. వివేచనతో ముందుకు సాగాలన్నారు. బ్రదర్ జాన్ విక్టర్ చెప్పిన బైబిల్ వాక్యాలను బ్రదర్ తిమోతి తెలుగులో తర్జుమా చేశారు. ఈ సమావేశంలో రాజేంద్రనగర్ పాస్టర్స్ ' పెలోషిప్ అధ్వక్షులు రెవరెండ్ కె.సుందర్ పాల్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు ఫెలోషిప్ కు నెల నెల సభ్యత్వం చెల్లించాలన్నారు. త్వరలోనే రాజేం ద్రనగర్ క్రిస్టియన్ యూత్ కమిటీ ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఫెలోషిప్ కోశాధికారి రెవరెండ్ జేపీ పాల్ ఫెలోషిప్ చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా బైబిల్ సందేశాలను అందజేసిన బ్రదర్ జాన్ విక్టర్ ను. తర్జుమా చేసిన బ్రదర్ తిమోతి లను ఫెలోఫిప్ తరపున సన్మానించారు. కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి రెవరెండ్ ఇ.మనోహరం, సభ్యులు రెవరెండ్ సామ్యూల్ రాజ్, రెవరెండ్ అనంద్ పాల్ , రెవరెండ్ పాల్ దేవరాజ్ లు పాల్గొన్నారు.



# సంక్షేమ సంఘాలు కాలనీల అభివృద్ధికి పట్టుకొమ్మలు

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్

కూకట్‌పల్లి, మార్చి 18 (ప్రభాత ఉదయం) సంక్షేమ సంఘాలు కాలనీల అభివృద్ధికి పట్టుకోమని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తుమ్ శ్రావణ్ కుమార్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో స్నేహపూర్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలలో అధ్యక్షుడిగా వినోద్ యాదవ్, అసోసియేషన్ సభ్యులతో కలసి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్ వారిని శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ స్నేహపరి కాలనీ వాసులకు ఓపెన్ నాళా సమస్య నుండి విముక్తి కల్పించామని,కొత్తగా వచ్చిన కమిటీ కాలనీ అభివృద్ధి కొరకు మరింత పాటు పడాలని, అందుకోసం ఎప్పటి లాగానే తమవంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, వెంకటేశ్వర్ రెడ్డి, చలమా రెడ్డి, శ్రీనివాస్, దశరథ్, రాము, నారాయణ రావు, ముస్తక్, వసీం, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# బాబుల్ రెడ్డి నగర్ బస్తీ వ్యవస్థాపకులలో ఒకరైన సోమ జగన్నాథం గుప్తా మృతి



బుద్వేల్, మార్చి 18 (ప్రభాత ఉ దయం): ఆర్యవైశ్య సంఘం నాయకులు, బాబులౌరెడ్డినగర్ బస్తీ వ్యవస్థాపకులలో ఒకరైన సోమ జగన్నాథం గుప్తా(92) మంగళవారం ఉదయం బాబులెరెడ్డినగర్ లోని తన నివాసంలో మరణించారు. ఆయన మరణవార్త గురించి తెలుసుకున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్, మైలార్ దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి , బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పి.కార్తీక్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేశ్ తదితరులు సోమ జగన్నాథం గుప్తా బౌతిక కాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు. సోమ జగన్నాథం గు ప్తా కుమారుడు బీఆర్ఎస్ నాయకుడు సోమ శ్రీనివాస్ గుప్తా తో పాటు కుటుంబ సభ్యులను పరమార్శించారు. అంత్యక్రియలు ఆరాంఘర్ స్మశానవాటికలో జరిగాయి.

# బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా కాడెం సుదాకర్



బుద్వేల్, మార్చి18(ప్రభాత ఉదయం): బీజేపీ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్ గూడ నివాసి కాడెం సుదాకర్ రెండవ సారి నియమితులైనారు. బీజేపీ పార్టీ హైదర్ గూడ గ్రామ కమిటీ సభ్యునిగా, యువమోర్చా నాయకునిగా, పార్టీలో వివిధ హెూదాలలో పనిచేసిన కాడెం సుదాకర్ ను రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా నియమించారు. ఈ సందర్భంగా కాడెం సుదాకర్ మాట్లాడుతూ, నాకు తెలివి వచ్చినప్పటి నుంచి పార్టీ కోసం అంకిత భావంతో పనిచేస్తున్నానన్నారు. దేశం కోసం, దర్మం కోసం పనిచేస్తున్న ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వం లో బీజేపీ లో పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ కేంద్రంలో చేపడుతున్న పథకాలను గడపగడపకు తీసుకువెళ్లి తెలంగాణ రాష్ట్రంలో బీజేపీని బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానన్నారు.



సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు

## శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

# వార్షికోత్సవ ఉత్సవాలు



బుద్వేల్, మార్చి18(ప్రభాత ఉదయం): ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైసింగ్ ఇండియా (పీఎం శ్రీ) పథకంలో బాగంగా మంగళవారం శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉ న్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 60 సంవత్సరాల పాఠశాల చరిత్రలో వార్షికోత్సవం జరుపుకోవడం ఇదే మొదటి సారి కావడంతో విద్యార్థులు ఆటపాటలతో చాలా ఉ త్సహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా రాజేంద్రనగర్ మండల విద్యాశాఖాధికారి శంకర్ రాథోడ్ హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణ గా చదువుకో వాలన్నారు. పాఠశాలలో ఉన్న ఆవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు కిషన్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ సునీత, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, బస్తీ ప్రజలు పాల్గొన్నారు.

## బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

# 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పార్టీ



బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



ఉపాధ్యాయులు

బుద్వేల్, మార్చి18(ప్రభాత ఉదయం): బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలుకుతు 9వ తరగతి విద్యార్థులు ఫేర్వెల్ పార్టీ ఇచ్చారు. ఈ వేడుకలలో పాఠశాల ప్రధానోపాద్యాయురాలు ఝాన్సీరాణి తో పాటు ఉ పాద్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ప్రధానోపాద్యాయురాలు ఝాన్సీ రాణి మాట్లాడుతూ, 10వ తరగతి విద్యార్థులు ఈ నెల 21 నుంచి జరుగనున్న వార్షిక పరీక్షలలో పరీక్షలు బాగా రాసి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. భవిష్యత్లో ఉన్నత చదువులు చదివి దేశానికి, సమాజానికి, కుటుంబానికి పేరు తీసుకురావాలన్నారు.



తహసిల్దార్‌కు వేతనాలు పెంచాలని వినతిపత్రం అందజేస్తున్న ఆశ వర్కర్లు

## ఆశలకు పిక్సీడ్ వేతనం
# 18 వేల రూపాయలు ఇవ్వాలి
### సీఐటీయూ సీనియర్ నాయకులు బిన్ సుదర్శన్

కూకట్‌పల్లి, మార్చి 18 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమం లో సీఐటీయూ సీనియర్ నాయకులు బిన్ సుదర్శన్ పాల్గొని అయన మాట్లాడుతు ఆశల జీతాలు పెంచాలని, ఈ అసెంబ్లీ సమావేశంలో బడ్జెట్ కేటాయించి ఆశలకు ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని అన్నారు. ఆశలకు ఇ ఎస్ ఐ, పిఎస్ లు కల్పించాలని మాట్లాడారు. అనంతరం ఎంఆర్వో కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు అనిత, సబియా, ఆశలు సంతోష్ భాయ్,కవిత,విజయ లక్ష్మి,సుమలత, స్వరూప తదితరులు పాల్గొన్నారు.



## బస్తీ సమస్యలపై దృష్టి సారించి సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలి
### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్

కూకట్‌పల్లి, మార్చి 18 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గంలో ఉన్న బస్తి సమస్యలపై ప్రతి ఒక్క కార్యకర్త దృష్టి సారించి ఆ సమస్యల పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. ఫతేనగర్ డివిజన్ పరిధిలో దీన్ దయాల్ నగర్ బస్తీ అసోసియేషన్స్ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో అధ్యక్షుడిగా విజయభాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా హరిప్రసాద్, స్థానిక ప్రజలు అధిక మెజారిటీతో గెలిపించారు. బస్తీ ఎన్నికలలో గెలుపొందిన విజయ భాస్కర్ రెడ్డి, హరిప్రసాద్ కుకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారితో బండి రమేష్ మాట్లాడుతూ బస్తి సమస్యల అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టి దీన్ దయాల్ నగర్ ను మంచిగా తీర్చిదిద్దాలని బస్తి వారి అందరితో సమైక్యంగా కలిసి ఉండాలని బండి రమేష్, సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, గోవింద్ ,శివా చౌదరి, రమణ, భరత్, తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి పరీక్షలు
# పకడ్బందీగా నిర్వహించాలి

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి18(ప్రభాత ఉదయం)మార్చి 21 నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో కేటిదొడ్డి మండలం నందిన్నెలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందిన్నె పరీక్ష కేంద్రంలో ఏర్పాట్లను మంగళవారం పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరిండెంట్ వెంకటేశ్వర రెడ్డి, ఎంఈఓ కె. వెంకటేశ్వరరావు పరిశీలించారు. పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్ తదితర సౌకర్యాలను కల్పించాలన్నారు. పరీక్షలను విజయ వంతంగా నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. వారి వెంటా ప్రధానోపాధ్యాయులు ఎన్.విజయభాస్కర్ , ఉపాధ్యాయులు ఉన్నారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షులుగా
# టి.రామాంజనేయులు



గద్వాల ప్రతినిధి:మార్చి18(ప్రభాత ఉదయం) జోగుళాంబ గద్వాల జిల్లా బీజేపీ అధ్యక్షులుగా టి. రామాంజనేయులు ఆ పార్టీ నియమిస్తు ఉత్తర్వులు జారీ చేసింది. మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ ఆశీస్సులతో టి.రామాంజనేయులు జిల్లా అధ్యక్ష పదవి వరించిందని తెలు స్తోంది. జిల్లా అధ్యక్ష పదవికి ముగ్గురు నామినేషన్లు వేయడంతో ఆ పార్టీ అధిష్టానం అన్నివిధాలా ఆలోచించి బీసీ వర్గానికి చెందిన టి. రామాంజనేయులుకు జిల్లా అధ్యక్ష బాధ్యతలు కట్టబెట్టింది. మాజీ అసెంబ్లీ కన్వీనర్ గా కొనసాగుతున్న టీ. రామాంజనేయులు ఆయన నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ బలోపేతంగా పని చేస్తు చురుకైన నాయకులుగా పేరొందారు. నా పై నమ్మకంతో బిజెపి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పజెప్పిన భారతీయ జనతా పార్టీకి , మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణకు ధన్యవాదాలు తెలుపుతూ నమ్మకాన్ని నిలబెడతానని సమిష్టిగా పనిచేసి జిల్లాలో బిజెపి పార్టీ ని బలోపేతం చేస్తానని వెల్లడించారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు నియామకం పట్ల పట్టణ ప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులు హర్ష ం వ్యక్తం చేస్తూ, అభినందించారు.

# బ్రిడ్జి నిర్మాణంలో అలసత్వం ఎందుకు



### నడిగడ్డ హక్కుల పోరాట సమితి చైర్మన్ రంజిత్ కుమార్
### కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో ఆగిపోయిన బ్రిడ్జి సమస్యను పట్టించుకోని పాలకులు , అధికారులు

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి18(ప్రభాత ఉదయం)ధరూర్ మండలంలోని నీలహళ్లి మరియు పాతపాలెం మధ్యలో అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి నిర్మాణంలో అధికారులు అలసత్వం ఎందుకు ప్రదర్శిస్తున్నారని నడిగడ్డ హక్కుల పోరాట సమితి చైర్మన్ రంజిత్ కుమార్ అన్నారు. ధరూర్ మండలం నీళ్లహళ్లి పాతపాలెం గ్రామాల మధ్య ఉన్న అసంపూర్తిగా బ్రిడ్జి నిర్మాణాన్ని ఎన్ హెచ్ పి ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గత కొన్ని సంవత్సరాలుగా కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో బ్రిడ్జి నిర్మాణ పనులు నిలిచిపోయాయని అన్నారు. ఈ విషయంపై పాలకులు మరియు అధికారులు ఇట్టి సమస్యలు పరిష్కరించడంలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారిందని తెలిపారు. నీళహళ్లి ,పాతపాలెం గ్రామాల మధ్యలో ఉన్న బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయితే దాదాపు 20 గ్రామాలకు రాకపోకలు సాగుతాయన్నారు. మూడు సంవత్సరాల క్రితం నుండి బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోవడంతో ప్రజలు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనికి కారణం కాంట్రాక్టర్ మరియు పాలకుల నిర్లక్ష్యమే అని ఆయన తెలిపారు. అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని చెప్పిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మీ అభివృద్ధి ఏంటో ఇక్కడ మీ పాలనలో అర్ధాంతరంగా ఉన్న బ్రిడ్జి నిర్మాణం చూస్తే స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. 2014 సంవత్సరం నుండి ఇప్పటి వరకు బిఆర్ఎస్ పార్టీ హయంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ హయంలో కూడా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కొనసాగుతున్నారని, బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే స్వయానా భూమి పూజ చేశారని, కానీ ఇప్పటివరకు బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోవడం వెనక అంతర్యం ఏమిటో అర్థం కావడంలేదని తెలిపారు. కాంట్రాక్టు కమిషన్ల కోసం అభివృద్ధి పనులను అసంపూర్తిగా నిలుపుతూ, నడిగడ్డ ప్రజలను అనేక హామీలతో మరియు అభివృద్ధి పేరుతో మోసానికి గురి చేస్తున్నారని ఇలాంటి పాలకులను నమ్మి మోసపోవద్దని ప్రజలను కోరారు. మీ పాలనలో గద్వాల నియోజకవర్గ అభివృద్ధి నెరవేరడం లేదని, మీ అభివృద్ధిని నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నామని అన్నారు. వెంటనే ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, నాయకులు బలరాం నాయుడు, మునెప్ప, ఇస్మాయిల్,రాము, జగదీష్,జమ్మన్న, ఆంజనేయులు, నాగరాజు,మల్దకల్, భూపతి నాయుడు, ప్రేమ్ రాజ్, రంగప్ప, తోక గోవింద్, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.





## వృద్ధులపై దాడి చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి18(ప్రభాత ఉదయం)ఇద్దరు మతిస్థిమితం లేని వృద్ధులపై గుర్తు తెలియని వ్యక్తులు దాడికి పాల్పడిన ఘటన గద్వాల మండలం చెనుగోనిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కుర్వ రాముడు, సోమేశ్వరీ దంపతులిద్దరు మతిస్థిమితం కోల్పోవడంతో బిక్షాటన చేసుకుంటూ గ్రామంలో ఎక్కడ ఒక్కచోట తలదాచుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మంగళవారం ఉదయం అంగన్ వాడి కేంద్రం ఆవరణలో వారిద్దరు రక్తపు మడుగులో ఉండటాన్ని గ్రామస్తులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. గాయపడిన వారిని గద్వాల జిల్లా ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఈ దాడికి పాల్పడినట్లు గ్రామస్తులు అనుమానిస్తున్నారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. గద్వాల టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కళ్యాణ్ కుమార్ తెలిపారు.



మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

## మచ్చ బొల్లారం స్మశానవాటికలో డంప్ యార్డనుతొలగించాలి
### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, మార్చి18(ప్రభాత ఉదయం)మచ్చ బొల్లారం స్మశానవాటికలో అక్రమంగా ఏర్పాటయిన డంప్ యార్డను తొలగించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. శాసనసభ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని కలిసి మచ్చ బొల్లారం స్మశానవాటికలో అక్రమంగా ఏర్పాటయిన డంప్ యార్డను తొలగించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. గత రోజులుగా స్థానిక ప్రజలు సదరు డంప్ యార్డును తొలగించాలని జే.ఏ.సి.గా ఏర్పడి బల్దియాతో పోరాటం చేస్తున్నారు. ఎమ్మెల్యేకి కూడా తమ సమస్యను తెలియజేయగా డంప్ యార్డును సందర్శించిన ఎమ్మెల్యే పరిస్థితి తీవ్రతను గమనించి, బల్దియా ,రాంకీ అధికారులతో సమావేశమై వీలయినంత త్వరగా హిందూ స్మశాన వాటిక నుండి డంప్ యార్డు తొలగించాలని కోరారు.అయినా పరిస్థితిలో మార్పు రాకపోవడంతో తానే స్వయంగా ప్రజలతో కలిసి డంప్ యార్డు చెత్తలో కూర్చొని ధర్నా నిర్వహించడంతో పాటు ఈరోజు సంబంధిత మంత్రి కి కూడ వినతిపత్రం ఇస్తూ డంప్ యార్డు ద్వార వస్తున్న కాలుష్యం నుండి ప్రజలను పర్యావరణాన్ని కాపాడాలని కోరారు.



సీఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్యే లు

## ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు వేయి కోట్లు కేటాయించాలి: ఎమ్మెల్యే జీఎం ఆర్

కొత్తకోట, మార్చి 18(ప్రభాత ఉదయం) ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు 1000 కోట్లు బడ్జెట్లో కేటాయించాలని దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు గవినోళ్ల మధుసూదన్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. మంగళవారం రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను పెంచేందుకు, వారి జీవితాల్లో వెలుగులు తెచ్చేందుకు 6000 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి ధన్యవాదాలు తెలియజేసి, అదే విధంగా అగ్రవర్ణాల్లోని పేదలకు సైతం (%జుఔ%) కోటా కింద అదనంగా 1000 కోట్లు కేటాయించి ఆదుకోవాలని కోరుతూ... ముఖ్యమంత్రి కి, టీపీసీసీ అధ్యక్షుడి కి మహబూబ్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ , నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం , షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ , నారాయణపేట ఎమ్మెల్యే పర్నికా రెడ్డి , దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ , భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి , వనపర్తి ఎమ్మెల్యేమేఘా రెడ్డి , వరంగల్ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి , తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి , రామగుండం ఎమ్మెల్యే శ్రీ. రాజ్ ఠాకూర్ , తదితర కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి, రేపు ప్రవేశపెట్టబోయే బడ్జెట్ లో తగిన కేటాయింపులు చేస్తామన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608